406) నాట

ప॥ ఎత్తుకొన్న బహురూప మిక మరి మానరాదు । చిత్తగించి మన్నించు శ్రీనరసింహా ॥

చ॥ పట్టి ప్రహ్లాదునికై కంబములోన నుండితివి । గట్టిగా కనకదైత్యు ఖండించితివి ।
యిట్టినీచేతలు విని యిందరు గొల్చేరు నిన్ను । కట్టుకొంటి వింతపని ఘననారసింహా ॥

చ॥ దేవతల మొరాలించి దీకొంటి వింతపనికి । చేత నభయము లిచ్చి చేయెత్తితివి ।
దేవుడ వని యెఱిగి త్రిజగాలు మ్రొక్కె నీకు । నీవల్లనే వచ్చె నిది నిత్యనారసింహా ॥

చ॥ భూకాంతవిన్నపము పొంచి విని గుఱైతివి । శ్రీకాంత తొడమీద జేకొంటివి ।
మీకును శ్రీవేంకటాద్రిమీదనె శరణంటిమి । దాకొనె మీమహిమలు దండినారసింహా ॥